www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 4 మే 2024

8 పేజీలు





ఏలూరు

పశ్చిమ గోదావరి

ఊరించి.. ఉసూరుమనిపించి..!

నరసాపురంలో ముఖ్యమంత్రి జగన్ పర్యటనపై సర్వత్రా చర్చ

నరసాపురం అభివృద్ధికి చేపట్టబోయే చర్యలపై నోరు మెదపని సిఎం

వశిష్ట వారధి, మెడికల్ కళాశాల, ఆక్వా యూనివర్సిటీ, ఫిషింగ్ హార్బర్‌పై మౌనం

25 నిమిషాల్లో ముగిసిన ప్రసంగం

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపికి ఓటేయాలి

నరసాపురం సభలో ముఖ్యమంత్రి జగన్



నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను పరిచయం చేస్తున్న సిఎం జగన్

ప్రజాశక్తి - భీమవరం, నరసాపురం

నరసాపురంలో వైసిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్ పర్యటన సర్వత్రా చర్చకు దారి తీసింది. 59 నెలల కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపైనే జగన్ ప్రసంగం అంతా సాగింది. ఇప్పటివరకు చేసింది చెప్పుకొచ్చారే తప్ప రాబోయే కాలంలో చేపట్టబోయే పనులపై కనీసం నోరు మెదపలేదు. ఎన్నికల వేళ నరసాపురం అభివృద్ధికి వరాల జల్లు కురిపిస్తారని ఊరించినప్పటికీ జగన్ పర్యటన ఉసూరుమన్పించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా జగన్ తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి స్థానిక టైలర్ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు 11.30కు చేరుకునఆనరు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన కనకదుర్గమ్మ ఆర్చి వద్ద స్టీమర్ రోడ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభా ప్రాంగణానికి 12.09 గంటలకు చేరుకున్నారు. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం 10.35 గంటలకు నరసాపురం పర్యటనకు రావాల్సిన జగన్ గంట ఆలస్యంగా వచ్చారు. అప్పటికే సభా ప్రాంగణానికి చేరుకున్న ప్రజలు ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడ్డారు. 12.09 గంటలకు ప్రసంగం మొదలుపెట్టిన జగన్ కేవలం 25 నిమిషాలపాటు మాత్రమే మాట్లాడారు. అప్పటికే కాలాతీతం కావడంతో జగన్ ప్రసంగం మొదలుపె2ట్టిన 15 నిమిషాలకే జనాలు వెనుదిరగడాన్ని గమనించిన జగన్ తన ప్రసంగాన్ని కుదించుకుని ముగించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో గత 59 నెలల పాలనలో అందించిన సంక్షేమంపై మాత్రమే ప్రసంగమంతా సాగింది. పథకాలన్నీ ఏకరువు పెట్టారు. దిశా యాప్, మహిళా పోలీసుల గురించి ప్రత్యేకంగా చెప్పారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చామని, వైద్యానికి పెద్దపీట వేశామని తెలిపారు. 133 సార్లు బటన్ నొక్కి రూ.2.70 లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి అవినీతి, వివక్ష లేకుండా సంక్షేమాన్ని అందించామన్నారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా చేశానని చెబుతున్న చంద్రబాబు పేద ప్రజలకు ఏమి చేశారని ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో టిడిపి మేనిఫెస్టోను చదివి వినిపించిన జగన్ వీటిలో ఏ ఒక్క హామీ అయినా అమలు జరిగిందా అని అది ప్రశ్నించారు. మోసపూరిత హామీలతో కూటమి మరోసారి వస్తుందని, వారిచ్చిన హామీలను నమ్మొద్దని చెప్పారు. చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ ముగిసిపోతాయని, అదే జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. అయితే రాబోయే కాలంలో చేపట్టబోయే అభివృద్ధిపై నిర్దిష్టంగా చెప్పే ప్రయత్నం జగన్ నుంచి కానరాలేదు. జగన్ గతంలో నర్సాపురంలో పర్యటించి అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆ పనులకు ఇప్పటి వరకూ అతీగతి లేకుండాపోయింది. ప్రధానంగా ఆక్వా యూనివర్సిటీ, ఫిషింగ్ హార్బర్, మెడికల్ కళాశాల పనులు ముందుకు సాగిన పరిస్థితి లేదు. చివరకు వశిష్ట వారధి నిర్మాణం కూడా కలగానే మిగిలిపోయింది. అయితే జగన్ ఈ పనులపై కనీసం నోరు మెదపకపోవడం చర్చనీయాంశమైంది. ఈ సభలో నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, నరసాపురం, పాలకొల్లు ఎంఎల్‌ఎ అభ్యర్థులు ముదునూరి ప్రసాదరాజు, గుడాల గోపి,

6లో..

కొల్లేరు సమస్యలను పరిష్కరిస్తాం

స్థానిక ఎంఎల్‌ఎ అవినీతిపై తీవ్ర విమర్శలు

కలిదిండి, ముదినేపల్లి మండలాల్లో సమస్యలు ప్రస్తావన

కైకలూరును మున్సిపాల్టీగా అప్‌గ్రేడ్ చేస్తాం

కైకలూరు సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కొల్లేరు సరస్సు ఎంతో విశిష్టమైనదని, అటువంటి కొల్లేరు ఇబ్బందుల్లో పడిందని, ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న కాంటూరు, తాగునీరు, డ్రెయినేజీ, ఆక్వా రైతుల సమస్యలన్నింటినీ కూటమి అధికారంలోకొచ్చాక పరిష్కరిస్తామని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన కైకలూరులో పర్యటించారు. ఉదయం పది గంటలకు తాలూకా సెంటర్‌లో పవన్‌కల్యాణ్ సభ జరగనున్నట్లు ప్రకటించారు. దాని ప్రకారం జనం చేరుకున్నా పవన్ మాత్రం 1.45 గంటల వరకూ రాలేదు. శుక్రవారం కైకలూరులో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో వచ్చిన జనం ఎండవేడిమి తాళలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చిన వారంతా ఒంటిగంట ప్రాంతంలో వెళ్లిపోయేందుకు వెనుదిరిగారు. ఇంతలో హెలికాప్టర్ రావడంతో అంతా వెళ్లకుండా ఆగారు. హెలికాప్టర్ దిగిన తర్వాత కూడా దాదాపు 45 నిముషాల వరకూ ఆయన సభా ప్రాంగణానికి చేరుకోలేదు. దీంతో జనంలో తీవ్ర అసహనం వ్యక్తమైంది. ముందుగా ఏలూరు టిడిపి ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్, బిజెపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ స్థానిక ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు, ఆయన కుమారునిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎంఎల్‌ఎకు, ఆయన కొడుక్కి ఎందుకు భయపడాలన్నారు. కైకలూరు వారి సొంతం కాదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎంఎల్‌ఎ అవినీతి కోటలను బద్దలుకొట్టాలన్నారు. 50 ఎకరాలను దోచుకున్నారని విమర్శించారు. కాంటూరు సమస్య పరిష్కారానికి కేంద్రం సహకారం అవసరమని, అందుకే ఈస్థానం బిజెపికి ఇచ్చినట్లు తెలిపారు. అయితే 2014లో ఇక్కడ నుంచి బిజెపి తరపున కామినేని శ్రీనివాస్ గెలిచినా, నాటి నుంచి నేటి వరకూ కేంద్రంలో బిజెపినే అధికారంలో ఉన్నా ఈ సమస్యను పట్టించుకోకపోవడం గమనార్హం. మళ్లీ బిజెపిని గెలిపించాలని పవన్ పల్లవి అందుకోవడం ఏమిటో, కొల్లేరువాసుల బతుకులు కొల్లేరు పాలేనా అని జనం గుసగుసలాడుకుంటున్నారు. కలిదిండి మండలంలో అగ్నిమాపక కేంద్రం, ముదినేపల్లి మండలంలో ధాన్యం గొడౌన్‌లు, డిగ్రీ కాలేజీ, కైకలూరు నియోజకవర్గంలో ఇఎస్‌ఐ ఆసుపత్రి, ప్రభుత్వాసు పత్రిలో డయాలసిస్ సెంటర్, 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, అవసరమైన చోట వంతెనలు, కల్వర్టులు, కైకలూరు పంచాయతీని మున్సిపాలిటీగా మార్పు వంటి అన్ని పనులూ చేస్తామని పవన్ చెప్పుకొచ్చారు. దర్శిపూడి పాత రెగ్యులేటర్ స్థానంలో కొత్త రెగ్యులేటర్ నిర్మిస్తామన్నారు. ఆపరేషన్ కొల్లేరుతో దెబ్బతిన్న పదివేల ఎకరాల భూములపై పునరాలోచన చేస్తామన్నారు.



కైకలూరు సభలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

వైసిపికి అధికార దాహం

ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు

ఆంధ్రప్రదేశ్‌ను మార్చడానికి తన వంతు కృషి చేస్తానని, పవన్‌కల్యాణ్ అందరికీ రోల్ మోడల్ అని ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు తెలిపారు. శుక్రవారం కైకలూరులో జరిగిన పవన్ కళ్యాణ్ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసిపిది అధికార దాహం తప్ప జనానికి ఏమీ చేయదన్నారు.

ప్రాణం తీసిన పించన్..!

చిల్లేవారిపాలెంలో ఎండతీవ్రతకు వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట మండలం వల్లూరు శివారు చిల్లేవారిపాలెం గ్రామానికి చెందిన వృద్ధురాలు ఇంజేటి తాయారు (69) పింఛన్ సొమ్ము కోసం బ్యాంకు వద్దకు వెళ్లి ఇంటికొచ్చాక సొమ్మసిల్లి శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందింది. ఆమె భర్త మసీన్ ఇటీవల మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు. పెనుగొండ మండలం చినమల్లంలో చిన్న కుమార్తె గోగి సుజాత ఇంటి వద్ద ఉంటోంది. పెన్షన్ కోసం శుక్రవారం ఉదయం ఆచంట మండలం వల్లూరు బ్యాంకు వద్దకు సమీప బంధువు మోటారు సైకిల్‌పై వెళ్లింది. రద్దీ ఎక్కువ ఉండటంతో అక్కడే చాలాసేపు నిరీక్షించింది. తీరా కౌంటర్ వద్దకు వెళ్లాక ఆధార్ అప్‌డేట్ చేయించుకురావాలని సిబ్బంది చెప్పడంతో మట్టావానిపాలెంలోని ఆధార్ నమోదు కేంద్రానికి వెళ్లి అప్‌డేట్ చేయించుకుంది. అప్పటికే బాగా ఆలస్యం కావడంతో బ్యాంకుకు రేపు వెళ్దామని చిల్లేవారిపాలెం వెళ్లిపోయింది. ఎండలో తిరగడంతో ఇంటికెళ్లిన కొద్దిసేపటికే సొమ్మసిల్లి ప్రాణాలొదిలింది. పెన్షన్ కోసం ఎండలో తిరగడంతో వడదెబ్బకు గురై తాయారు మృతి చెందిందని బంధువులు తెలిపారు.

10 నుంచి కాల్వల మూత

ప్రజాశక్తి - ఏలూరు

గోదావరి డెల్టా పరిధిలో పంట కాలువలకు ఈ నెల పదో తేదీ నుంచి నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజినీర్ సతీష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రబీకిగాను నీటి సరఫరా నిరంతరాయంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పంట కాలువలకు నీటి విడుదల ఈ నెల పదో తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి నిలిపివేయాలని నిర్ణయించామని, ఈ విషయాన్ని రైతులు, ప్రజలు గమనంలో పెట్టుకోవాలని కోరారు.

దెందులూరు.. సమస్యల హోరు

మధ్యపేజీల్లో..


ఇండియా వేదికతోనే సమస్యల పరిష్కారం

8లో..

హోమ్ ఓటింగ్ తొలిరోజు విజయవంతం

8లో..

నేడు నూజివీడులో చంద్రబాబు పర్యటన



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం నూజివీడులో పర్యటించనున్నారు. ఎన్నికల పర్యటనలో భాగంగా ఉదయం ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉదయం పది గంటలకు సభ ముగించుకుని అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు నూజివీడు చేరుకుంటారు. నాలుగురోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడతారు. అనంతరం అక్కడ నుంచి హెలీకాప్టర్‌లో కాకినాడు చేరుకుని సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటించనున్నారు.

కైకలూరు ఎంఎల్‌ఎ డిఎన్‌ఆర్‌కు అస్వస్థత

విజయవాడ ఆసుపత్రిలో చికిత్స



ఆసుపత్రిలో డిఎన్‌ఆర్

ప్రజాశక్తి - కైకలూరు

కైకలూరు ఎంఎల్‌ఎ, వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి దూలం నాగేశ్వరావు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గురువారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. దీంతో అలసిపోయిన ఆయన గురువారం సాయంత్రం అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే హుటాహుటీన 108 వాహనంలో విజయవాడలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఎండ తీవ్రత వల్ల ఎంఎల్‌ఎ బాగా నీరసించినట్లు వైద్యులు ధ్రువీకరించారని, రెండు రోజుల విశ్రాంతి తీసుకోవాలన్నారని ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ తెలిపారు. కార్యకర్తలు, నేతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. శుక్రవారం పలువురు విజయవాడ వెళ్లి ఎంఎల్‌ఎను పరామర్శించారు.

ప్రారంభమైన హోమ్ ఓటింగ్

ప్రజాశక్తి - ఏలూరు


ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా ఏలూరులో శుక్రవారం హోం ఓటింగ్ ప్రారంభమైంది. తొలిరోజు ఈ కార్యక్రమాన్ని ఏలూరు రిటర్నింగ్ అధికారి ఎం.ముక్కంటి ప్రారంభించి ఆయా ప్రాంతాల్లో హోం ఓటింగ్ తీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 85 సంవత్సరాల పైబడిన వారు 70 మంది ఓటర్లు, వికలాంగులు 31 మంది మొత్తం 101 మంది ఓటర్లు హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరికి హోం ఓటింగ్ సదుపాయం కల్పించేందుకు 4 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సంబంధిత గృహాలను సందర్శించి ఫారం-12డిలో దరఖాస్తు చేసుకున్న వారికి హోం ఓటింగ్ సదుపాయం కల్పించామన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 4వ తేదీ శనివారం కూడా నిర్వహించబడుతుందన్నారు. ప్రతి టీంలో పిఒ, ఎపిఒ, మైక్రో అబ్జర్వర్, ఆర్మ్డ్ పోలీస్ గార్డ్, వీడియోగ్రాఫర్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సంబంధిత సెక్టార్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

దెందులూరు: ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా దెందులూరులో శుక్రవారం ప్రారంభించిన హోం ఓటింగ్‌లో 87 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. శుక్రవారం దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నిర్వహించిన హోం ఓటింగ్ తీరును ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి బి.లావణ్యవేణి మాట్లాడుతూ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 95 మంది ఓటర్లు హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరిలో తొలిరోజే 87 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారని తెలిపారు.

నూజివీడు రూరల్: నూజివీడు నియోజకవర్గంలో ఉన్నతాధికారుల ఆదేశంతో హోం ఓటింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్లు రిటర్నింగ్ అధికారి భవానీ శంకరి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఐదు టీములు హోమ్ ఓటింగ్‌కు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. పిఒ, ఎపిఒ, మైక్రో ఆఫీసర్, పోలీస్, వీడియో గ్రాఫర్ ఉంటారన్నారు. హోమ్ ఓటర్స్ 109 మందిలో ముగ్గురు మృతి చెందినట్లు తెలిపారు.

జంగారెడ్డిగూడెం టౌన్: మండలంలో పోలింగ్ కేంద్రానికి రాలేని ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి ఎన్నికల కమీషన్ ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించగా శుక్రవారం మండలంలో 18 మంది హోం ఓటింగ్‌ను వినియోగించుకున్నారని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.స్లీవ జోజి తెలిపారు. దేవులపల్లి గ్రామంలో అంగూరి ఆంజనేయులు తన ఓటును వినియోగించుకోగా, తిరుమలాపురంలో ముగ్గురు, పంగిడిగూడెంలో ఒక్కరు, నిమ్మలగూడెంలో ఒక్కరు, జంగారెడ్డిగూడెం పట్టణంలో 8 మంది తమ ఓటు వినియోగించుకున్నారు. మొత్తం 25 మంది హోం ఓటర్లకు గానూ 14 మంది తమ ఓటు వినియోగించుకోగా, ఇంకా 11 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉందని తెలిపారు.

ఆచంట: ఆచంట పంచాయతీ పరిధి బొంతు వారి పాలనకు చెందిన వికలాంగురాలు బండారు సోమలమ్మ తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఈ ఓటు హక్కును ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్వామి నాయుడు పర్యవేక్షించారు. నియోజకవర్గంలో 85 సంవత్సరాలు నిండిన ఓటర్లు, వికలాంగులు ఇంటి వద్ద నుంచి తమ ఓటు వేసేందుకు ఫారం 12డి ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు గతంలోనే అనుమతి ఇచ్చామని తెలిపారు. వైకల్యం కలిగిన వికలాంగ ఓటర్లు 47 మంది ఉన్నారని తెలిపారు



జంగారెడ్డిగూడెం టౌన్: హోం ఓటింగ్ చేస్తున్న వృద్ధుడు

చెక్ పోస్టుల్లో తనిఖీ

ప్రజాశక్తి - ఏలూరు, దెందులూరు

ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా వుండి అన్ని వాహనాలను క్షుణంగా తనిఖీ చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు టి.జోర్డన్ బూటియా తెలిపారు. దెందులూరు మండలం కలపర్రు, కొవ్వలి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద స్టాటిక్ సర్వేలైన్స్ తనిఖీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా నగదు, మద్యం, గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘాపెట్టి అన్నిరకాల వాహనాలను తనిఖీచేయాలన్నారు. అనుమానం వున్నా, ముందస్తు సమాచారం వున్నా, తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టులో నిర్వహిస్తున్న రిజిష్టర్లను తనిఖీచేసి సిబ్బందికి తగు సూచనలు అందించారు. వీరి వెంట ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ సహాయ వ్యయ పరిశీలకులు పిఎస్ విఎస్ శివనాగరాజు ఉన్నారు.

ముఖమండపానికి రూ.5 లక్షల విరాళం

ప్రజాశక్తి - కలిదిండి

శ్రీవర్రె జగన్నాథం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ఐ వర్రె వెంకట సత్యన్నారాయణ, నీరజ దంపతులు(యుఎస్ఎ) మండలంలోని కోరుకొల్లు పాటిమీద శ్రీసోమేశ్వర స్వామి దేవస్థానం నూతన ముఖమండపం నిర్మాణానికి తొలుత రూ.2,06,000 విరాళం అందించారు. అనంతరం రూ.3,00,482 ఇచ్చిన చెక్కును ఆలయ ఛైర్మన్ సి హెచ్.శ్రీనివాసరావుకు అందజేసినట్లు ట్రస్ట్ కార్యదర్శి చన్నంశెట్టి కృష్ణ తెలిపారు.

రాజకీయ ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి

జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు: పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు రోజు ప్రచురించే రాజకీయ ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎంసిఎంసి కమిటీ ముందస్తు అనుమతి లేకుండా పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందురోజు ప్రింట్ మీడియాలో ఎలాంటి రాజకీయ ప్రకటనలను ప్రచురించకూడదన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గతంలో పలు సందర్భాల్లో ప్రింట్ మీడియాలో అభ్యంతరకరమైన, తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచురితమయ్యాయన్నారు. వీటివల్ల ప్రభావితమయ్యే అభ్యర్థులు, పార్టీలకు అటువంటి సందర్భాల్లో వివరణ, ఖండన అందించే సమయం కూడా ఉండనందున ఎన్నికల చివరి దశలో ఇటువంటి ప్రకటనలు మొత్తం ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అవకాశం ఉన్నట్లు ఎలక్షన్ కమిషన్ గుర్తించిందన్నారు. అటువంటి ప్రకటనలకు పాల్పడిన వారిపై తగు చర్యలు ఎన్నికల కమిషన్ తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.

అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

నూజివీడు రూరల్: గ్రామీణ ప్రాంతాభివృద్ధి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. శుక్రవారం నూజివీడు మండలం జంగంగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ సంక్షేమ పాలన మళ్లీ మనకి తిరిగి కావాలంటే వైసిపిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఎంఎల్ఎగా తనని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని, భారీ మెజీరిటీతో గెలిపించాలని కోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న మేఘలాదేవి

బాలరాజును గెలిపించాలి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

జనసేన పోలవరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజును గెలిపించాలని టిడిపి రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి అన్నారు. చిర్రి బాలరాజును ఎంఎల్ఎగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని తెలిపారు. కొయ్యలగూడెంలోని పలు ప్రాంతాల్లో ఆమె టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేఘలాదేవి మాట్లాడుతూ పోలవరం అసెంబ్లీ సీటు కూటమి పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించబడిందని, అందుకు జనసేన అభ్యర్థి బాలరాజు పోటీ చేస్తున్నందున ప్రతి ఒక్కరూ గాజు గ్లాసు గుర్తుపై, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్‌కు సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బలుసు నాగేశ్వరరావు, వీరవరపు నివాస్, చోడిపిండి సుబ్రహ్మణ్యం, కొడపాక పాండు, నక్క బాబి, మాదేపల్లి శ్రీనివాస్, పండిదల నాని, విజయ్ సంకు, మధుబాబు, అంగడాల గంగాధరం, మట్టపర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న అప్పలనాయుడు

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

కొట్టు మధు కుటుంబీకులు ప్రతి సంవత్సరం వేసవికాలంలో ఇలాంటి చలివేంద్రాలు పెట్టడం ఎంతో శుభపరిణామమని, వేలాదిమందితో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో చలివేంద్రాన్ని పెట్టడం అభినందనీయని జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పల నాయుడు అన్నారు. ఏలూరు 1 టౌన్ కూరగాయల మార్కెట్ వద్ద కీర్తిశేషులు కొట్టు సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారులు కొట్టు మధు కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని శుక్రవారం టిడిపి ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య(చంటి), జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ పాదచారులకు దాహార్తిని తీర్చేందుకు వారి తండ్రి కీర్తిశేషులు కొట్టు సత్యనారాయణ జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొట్టు మధు వారి కుమారుడు కొట్టు మనోజ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏలూరులో మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని అన్నారు. అనంతరం అక్కడి నుంచి ప్రజాసంకల్ప యాత్రను నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కీర్తిశేషులు బడేటి బుజ్జి వియ్యంకుడు కొట్టు మధు, అల్లుడు కొట్టు మనోజ్, జనసేన నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, బోండా రాము నాయుడు, జనసేన రవి, నూకల సాయి ప్రసాద్, పవన్, కూనిశెట్టి మురళీ, జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపి గెలుపే లక్ష్యం

మండల అధ్యక్షులు కుచర్లపాటి నర్సింహారాజు

ప్రజాశక్తి - కుక్కునూరు



ప్రచార కార్యక్రంలో నర్సింహారాజు

వైసిపి పోలవరం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, బాలరాజు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం పార్టీ మండల అధ్యక్షులు కుచర్లపాటి నర్సింహారాజు ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో వైసిపి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా కుక్కునూరు రామాలయం గుడిలో కొబ్బరికాయ కొట్టి, రాములోరికి ప్రత్యేక పూజలు జరిపించి, రామయ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ జగన్ మోహన్ రెడ్డిపై ఉండాలని కోరుకుంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుచర్లపాటి నర్సింహారాజు మాట్లాడుతూ ప్రతి గడపకూ వెళ్లి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరవాత 58 నెలల కాలంలో ప్రతి ఇంటికి చేసిన మేలును, లబ్ధిని క్షుణ్ణంగా వివరించామని అన్నారు. కరోనాలాంటి కష్టకాలంలో జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్స్ ద్వారా చేసిన సేవను గుర్తుంచుకోవాలని, అవ్వ, తాతలకు, వితంతువులకు, నెలలో మొదటి తారీకునే అందించిన పింఛను కూడా గుర్తించుకోవాలని అన్నారు. టిడిపి చేసిన కుట్రల వల్ల ఇప్పుడు పింఛను తీసుకునే ప్రతి ఒక్కరూ ఎండలో నిలబడి ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురౌతున్నారో ఒకసారి గమనించాలని కోరారు. చంద్రబాబు పాలన గుర్తొస్తేనే అవ్వా, తాతలు భయంతో వణికిపోతారని, బాబు పాలన తలచుకుంటేనే ఫెంక్షనర్లు కంట కన్నీళ్లు ఆగవని, బాబు పాలనలో పెన్షన్ తీసుకోవడానికి అవ్వా, తాతలు పడిన అవస్థలు అన్నీ ఇన్నీ కావని అందుకే జగన్ మోహన్ రెడ్డికి ప్రతి ఇంట్లో బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. పోలవరం అభ్యర్థి తెల్లం రాజ్యాలక్ష్మి బాలరాజు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ మాధిరాజు వెంకన్నబాబు, రావు వినోద్, కుచర్లపాటి చిన్న నర్సింహారాజు, భూపాతి చిన్నారంగరాజు, మొకరాల హరీష్ పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టార్

ప్రజాశక్తి - పోలవరం




ప్రచారంలో జానీ మాస్టర్, బాలరాజు

కూటమి అభ్యర్థులను గెలిపించాలని, రానున్న ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి చిర్రి బాలరాజుని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌ని గెలిపించాలని సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అన్నారు. మండలంలో శుక్రవారం టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి చిర్రి బాలరాజు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి తరుపున కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పాల్గొన్నారు. పాత పోలవరంలో గ్రామ దేవత కడెమ్మ తల్లికి చిర్రి బాలరాజు ప్రత్యేక పూజలు చేసి, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు గునపర్తి చిన్ని, జనసేన ఐటీ వింగ్ కోఆర్డినేటర్ ఆటపాకుల వెంకటేశ్వరరావు, మొగళ్ల హరిబాబు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టును విస్మరించిన వైసిపి

కాంగ్రెస్ ఏలూరు ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య

ప్రజాశక్తి - కామవరపుకోట



ప్రచారంలో మాట్లాడుతున్న లావణ్య

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సుమారు రూ.80 వేల కోట్లు ఖర్చు పెట్టినా చుక్క నీరు అందించలేకపోయారని, దీని గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడని కాంగ్రెస్ ఏలూరు నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య తెలిపారు. లావణ్య కామవరపుకోటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అధికార వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేక సంక్షేమం పేరు చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి, దేశానికి పట్టిన దరిద్రం బిజెపి అని, రాష్ట్రంలో ఒక్క శాతం కూడా ఓట్లు లేని బిజెపి కొన్ని పార్టీలతో బహిరంగ పొత్తు, ఇంకో పార్టీతో రహస్య పొత్తు పెట్టుకుందని తెలిపారు. రాజధాని లేని రాష్ట్రంగా ఎపిని జగన్ తీర్చిదిద్దారని అన్నారు. రాష్ట్రానికి మంచి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం, ఇండియా వేదిక అధికారంలోకి రావాలని తెలిపారు.

బిజెపిని తుంగలో తొక్కాలి : బొడ్డు నోబుల్

ప్రజాశక్తి - ముదినేపల్లి



ప్రచారం చేస్తున్న నోబుల్

కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపిని తుంగలో తొక్కాలని కాంగ్రెస్ కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బొడ్డు నోబుల్ అన్నారు. గడప గడపకూ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం శుక్రవారం ముదినేపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు నోబుల్ సమక్షంలో 15 మంది వైసిపి మహిళలు, 10 మంది టిడిపి మహిళలు, 10 మంది వైసిపి నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే స్వేచ్ఛ, స్వతంత్రం ఉంటుందనే కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి బొడ్డు నోబుల్ మాట్లాడుతూ టిడిపి, జనసేన, వైసిపి కూడా బిజెపికే మద్దతు కాబట్టి ఈ పార్టీలను పక్కన పెట్టి కాంగ్రెస్‌ని గెలిపించుకోవాల్సిన భాధ్యత మనదేనని ఆయన తెలిపారు.

కైకలూరు: కాంగ్రెస్‌తోనే గ్రామాల్లోని పల్లెలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు నోబుల్ తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని ఆచవరం పంచాయతీ ఆనందరావుపేట, వింజరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ మేనిఫెస్టో పత్రాలను అందచేశారు. ఎస్‌సిలు మొత్తం వైసిపిని వీడి నోబుల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో ఒక్క తాటాకు ఇల్లు లేకుండా, పక్కా ఇల్లు నిర్మాణానికి కృషి చేస్తానని, ఎస్‌సి వాడలను అభివృద్ధి చేస్తానని గ్రామస్థుల సమక్షంలో హామీ ఇచ్చారు. అభ్యర్థితో కలిసి గ్రామస్థులు ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు.

నేరాలు - ఘోరాలు

మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

మండలంలోని మీర్జాపురం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పాత మల్లవల్లి గ్రామానికి చెందిన బుల్లిగర్ల కోటేశ్వరరావు(46) అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 36 అక్రమ మద్యం బాటిళ్లను, మోటర్ బైక్‌ను సీజ్ చేశారు. యానం నుంచి తక్కువ ధరలో మద్యం బాటిళ్లను తీసుకుని వచ్చి అధిక ధరలకు విక్రయం చేస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేపట్టారు.



పింఛన్ కోసం పడిగాపులు కాస్తున్న వృద్ధులు

రెండు నెలలుగా పింఛన్‌దారుల కష్టాలు

ప్రజాశక్తి - కుక్కునూరు

కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని పలు గ్రామాల్లో పింఛన్‌దారులు నానా కష్టాలు పడుతున్నారు. జగన్ ప్రభుత్వంలో మొదటి తారీకునే పెన్షన్ వారి ఇంటి వద్దకే వాలంటీర్ల ద్వారా చేరేది. ఇప్పుడు గత రెండు నెలలుగా పింఛన్‌దారులకు కష్టాలు మొదలయ్యాయి. మే నెలలో మండు టెండల్లో ప్రజలు పింఛన్ కోసం బ్యాంక్‌ల వద్ద క్యూ కట్టి నానా ఇబ్బందులూ పడుతున్నామని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులతో సోషల్ మీడియా పోలవరం నియోజకవర్గ కన్వీనర్ మల్లెల చంటి నాయుడు మాట్లాడుతూ మరలా జగన్ ప్రభుత్వం వస్తుంది, మీకు ఏ బాధలూ ఉండవు, మరలా మీ ఇంటివద్దకే పింఛన్ వస్తుందని అన్నారు. ప్రజలకు మేలు జరగాలంటే జగన్ ప్రభుత్వంతోనే జరుగుతుందని తెలిపారు.



ఎన్నికల ప్రచారంలో టిడిపి నేతలు

కొయ్యలగూడెంలో టిడిపి, జనసేన ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మండలంలోని పొంగుటూరు పంచాయతీ కన్నాయగూడెం గ్రామంలో టిడిపి ఏలూరు నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ సైకిల్ గుర్తుకు, జనసేన పోలవరం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి చిర్రి బాలరాజు గ్లాస్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు నిమ్మగడ్డ చక్రదరరావును పుట్టా మహేష్ మర్యాదపూర్వకంగా కలసి పార్టీకి ఎనలేని సేవా చేశారని తెలిపారు. ఆయనతో పాటు పోలవరం మాజీ ఎఎంసి ఛైర్మన్ పారేపల్లి రామరావు, పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రగడ రమేష్, చాపర్ల గణేష్, తంకట రమేష్, నల్లూరి గోపి, పారేపల్లి పవన్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇవిఎంల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇవిఎంల కమిషనింగ్ ప్రక్రియ శుక్రవారం నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టారు. ఉంగుటూరు నియోజకవ ర్గంలో 214 పోలింగ్ కేంద్రాలున్నాయి. ఇవిఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్), వివి పాట్(ఓటర్ వెరిఫిబుల్ పేపర్ ఆడిట్ ట్రైయల్), బీయూ(బ్యాలెట్ యూనిట్)ల్లో పోటీల్లో ఉండే అభ్యర్థుల బ్యాలెట్ పత్రాలను పొందుపరచే(ఇవిఎం కమిషనింగ్) ప్రక్రియను పగడ్బందీగా చేపట్టామని రిటర్నింగ్ అధికారి, ఏలూరు ఆర్‌డిఓ ఖాజావలీ పేర్కొన్నారు. వివిధ హోదాల్లో ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న టిడిపి కూటమి మేనిఫెస్టో

టిడిపి తణుకు ఎంఎల్ఎ అభ్యర్థి రాధాకృష్ణ సతీమణి కృష్ణతులసి


ప్రచారంలో కృష్ణతులసి

ప్రజాశక్తి - తణుకురూరల్

టిడిపి కూటమి మేనిఫెస్టో మహిళలను బాగా ఆకట్టుకుంటుందని టిడిపి తణుకు ఎంఎల్ఎ అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి కృష్ణతులసి అన్నారు. ఇరగవరం మండలం ఇరగవరంలో ఆమె శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణతులసి మాట్లాడుతూ మహిళలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి గతంలో ఆరిమిల్లి రాధాకృష్ణ ఎంఎల్ఎగా ఉన్నప్పుడు రోడ్లు బాగు పడ్డాయని, డ్రెయినేజీ వ్యవస్థను ఆధునీకరించారని, అభివృద్ధిని సాకారం చేశారని గుర్తు చేసుకుంటున్నారన్నారు. వైసిపి హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, సామాన్య కుటుంబాలు అవస్థలు పడుతున్నాయన్నారు. తణుకు ప్రజల గురించి అహర్నిశలు శ్రమించే ఆరిమిల్లి రాధాకృష్ణను గెలిపించుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండియా వేదికతోనే రాష్ట్రాభివృద్ధి

కాంగ్రెస్ చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి ఎలిజా



ప్రచారంలో ఎలిజా

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

ఇండియా వేదికతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి ఉన్నమట్ల ఎలిజా అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎలిజా, వామపక్ష పార్టీల నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియా వేదికతోనే ప్రత్యేక హోదా సాధ్యమన్నారు. రానున్న ఎన్నికలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయాలి

వైసిపి ఆచంట నియోజకవర్గ ఇన్‌ఛార్జి రవిరాజు


ప్రచారంలో రవిరాజు

ప్రజాశక్తి - ఆచంట

నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి వైసిపి ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాధరాజుకు ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రవిరాజు అన్నారు. మండలంలోని పెనుమంచిలి, తూర్పుగరువు, కంచివారిపాలెం గ్రామాల్లో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి గెలుపును ప్రజలు కోరుకుంటున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గణేశుల శేషవాణి సుబ్బారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు నక్కా ప్రేమ్‌కుమార్, నాయకులు గండి బాబూరావు, పి.బెంజిమెన్ పాల్గొన్నారు.

చింతలపూడి అభివృద్ధికి కృషి : కంభం విజయరాజు


ప్రచారంలో విజయరాజు

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉండేలా తాను కష్టపడి పని చేస్తానని వైసిపి చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. చింతలపూడి పట్టణంలో సుప్రీంపేట గ్రామంలో వాకింగ్ విత్ కెవిఆర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రోడ్ల, డ్రెయినేజీలు లేవని చెప్పారు. విజయరాజు మాట్లాడుతూ ఎన్నికలో తనను గెలిపించాలని, సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని చెప్పారు. చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉండేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొప్పుల నాగు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలిపించండి.. ఉండిని అభివృద్ధి చేస్తా

ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎంఎల్ఎ అభ్యర్థి శివరామరాజు


ప్రచారం చేస్తున్న శివరామరాజు

కాళ్ల :మరోసారి తనను ఆదరిస్తే ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. మండలంలోని పెదఅమిరం, వేంపాడు, కోపల్లె, బొండాడ, బొండాడపేట, జక్కరం, సీసలి, కోమటిగుంట గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాటా ్లడుతూ ఎన్నికల్లో తనను ఎంఎల్ఎగా గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివరామరాజు అభిమానులు పాల్గొన్నారు.

జగన్‌ను ఓడించకపోతే భవిష్యత్తు నాశనమే

జనసేన భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థి రామాంజనేయులు


మాట్లాడుతున్న రామాంజనేయులు, రఘురామ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

రానున్న ఎన్నికల్లో జగన్‌ను ఓడించకపోతే భవిష్యత్తు నాశనమేనని, న్యాయ స్థానమంటే వైసిపి ప్రభుత్వానికి భయమే లేదని జనసేన భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. స్థానిక అల్లూరి సీతారామరాజు కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన న్యాయవాదుల ఆత్మీయ సమావేశంలో అంజిబాబు పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్నే తాకట్టు పెట్టేసిందని, ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. చట్ట విలువలు తెలిసివాళ్లు న్యాయవాదులని, టిడిపి కూటమి ప్రభుత్వం రాగానే న్యాయవాదులకు న్యాయం చేస్తామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామన్నారు.

ఉన్మాదితో పోరాడా..అరెస్ట్ చేశారు : రఘురామ

ఉన్మాదితో పోరాడనని, తనపై రాజద్రోహ కేసు కూడా పెట్టించి అరెస్ట్ కూడా చేశారని ఎంపీ, టిడిపి ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయం జరిగిందన్నారు. న్యాయమన్నా, చట్టమన్నా జగన్‌కు గౌరవం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నరసాపురం ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, ఎంఎల్‌సి రఘువరన్, ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, వీరవల్లి శ్రీనివాస్, వేంద్ర శ్రీనివాస్, కెవి.రమేష్, నీలతి రమేష్, కామాన రామకృష్ణ, అడబాల శ్రీనివాస్, కల్పన, మల్లిక, దాసరి మురళీ, న్యాయవాదులు పాల్గొన్నారు.



దెందులూరు.. సమస్యల హోరు

నియోజకవర్గంలో సాగు, తాగు, రహదారుల సమస్యలు
అస్తవ్యస్థంగా డ్రెయినేజీ వ్యవస్థ

దెందులూరు నియోజకవర్గం సమస్యలకు నిలయంగా మారింది. పాలకులు మారుతున్నా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలేదని ప్రజలు వాపోతున్నారు. అధ్వానంగా రోడ్లు, అస్తవ్యస్థంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థతో ప్రజలు సతమతమవుతున్నారు. ప్రధానంగా వేసవిలో తాగు, నీరు అందక వారి ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఏలూరు మండలంలో విలీనమైన ఏడు గ్రామాల్లో మిగతా గ్రామాల్లో తాగునీరు సమస్య ప్రధానంగా ఉంది. పెదపాడు మండలంలో కృష్ణా కాలువలో తూడు, చెత్త పేరుకుపోయినా ఆధునికీకరణ చేపట్టడంలేదు. దెందులూరు సమస్యలకూ కేంద్రంగానే ఉంది. రోడ్ల సమస్యతో పాటు సాగునీటి సమస్య ఉంది. పెదవేగి మండలంలో జగన్నాధపురం ఎత్తిపోతల పథకం ముందుకు సాగడంలేదు. తమ్మిలేరుపై విజయరాయి వద్ద వంతెన నిర్మాణం ప్రణాళిక దశలోనే మిగిలిపోయింది.


పెదపాడు మండలంలో సాగునీరు లేక నెర్రలిచ్చిన భూమి


దెందులూరు మండలంలో అధ్వానంగా ఉన్న రోడ్డు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్, దెందులూరు

ఏలూరు నియోజకవర్గం చుట్టుపక్కల విస్తరించి ఉన్న దెందులూరు నియోజకవర్గాన్ని సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. నియోజకవర్గంలో పెదపాడు, ఏలూరు, దెందులూరు, పెదవేగి మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల్లో సాగు, తాగునీటి సమస్యలు, అస్తవ్యస్థ మురుగునీటి పారుదల వ్యవస్థ, రాళ్లతో నిండిన రహదారులు వంటి అనేక సమస్యలు నెలకొన్నాయి.

సమస్యల ఖర్ఖానా ఏలూరు మండలం

ఏలూరు మండలంలో అనేక సమస్యలు తిష్ట వేసి ఉన్నాయి. మండలంలో ఏడు వేల ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. ప్రతిఏటా ఖరీఫ్, రబీలో సాగునీటి సమస్య ఏర్పడుతుంది. గోదావరి ఆయకట్టుకు టేయిల్యాండ్ ప్రాంతం కావడంతో నీరు అందించినప్పటికీ శివారు పొలాలకు సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. మండలంలోని ఏలూరు నగరంలో విలీనమైన ఏడు గ్రామాలు మినహా మిగిలిన గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పైపులైన్ ద్వారా నీరు సరఫరా చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అది సాధ్యం కాలేదు. దీంతో వేసవి వచ్చిందంటే తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక పేదల ఇబ్బందులైతే వర్ణనాతీతం. మహేశ్వరపురం ముండికోడు రక్షిత మంచినీటి పథకాలు ఉన్నాయి. వీటిని పూర్తిస్థాయిలో నింపలేని పరిస్థితి ఉంది. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. విలీన గ్రామాలు నీటి కొరతతో ఇబ్బంది ఎదుర్కొంటున్నాయి. ఎన్‌టిఆర్, జగనన్న, ఇందిరమ్మ కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏలూరు నగరం నుంచి ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్లు అభివృద్ధికి నోచుకోలేదు. రోడ్ల విస్తరణ జరగకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు అధికంగానే ఉన్నాయి.


ఏలూరు మండల మాదేపల్లిలో అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణాలు

అభివృద్ధిలో "పేద"పాడు

పెదపాడు మండలం సమస్యలకు నిలయంగా మారింది. రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉంది. ఏలూరు నుంచి పెరికీడు వెళ్లే రహదారి గోతులమయంగా మారింది. టిడిపి ప్రభుత్వం హయాంలో రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ, తర్వాత వచ్చిన ప్రభుత్వం నిర్మాణానికి చర్యలు తీసుకోలేదు. మండలానికి వచ్చినటువంటి కృష్ణా కాలువ నిండా తూడు, చెత్త పేరుకుపోయాయి. చాలా ఏళ్లుగా ఆధునికీకరణ పనులు చేపట్టడం లేదు. కృష్ణా ఆయకట్టు పరిధిలో 22 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. కృష్ణా కాలువ చెత్త, చెదరంతో నిండిపోయి ఉండటంతో నీరు అందని పరిస్థితి నెలకొంది. కృష్ణా కాలువను ఆధునికీకరించాలని రైతులు గగ్గోలు పెడుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు, పెడచెవిన పెడుతున్నారు. మండలంలో డ్రెయినేజీ సమస్య కూడా ఉంది. చాలా గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయలేదు.

సమస్యలకూ దెందులూరు కేంద్రమే

దెందులూరు నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ సమస్యల్లో కూడా కేంద్రంలానే ఉంటుంది. ప్రధానంగా రోడ్ల సమస్య కొన్ని చోట్ల పట్టి పీడిస్తోంది. దెందులూరు, శ్రీరామవరం, పంగిడి, ఉండ్రాజవరం నుంచి హైవేకి వచ్చే, మలకచర్ల సూరప్పగూడెం రోడ్డు, మేదినరావుపాలెం, ముండూరు రోడ్లు అభివృద్ధికి నోచుకోలేదు. మెట్టలో సాగునీటి కొరత తీవ్రంగా ఉంది. బోర్ల నుంచి నీరు అందక ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కాలువల్లో తూడు తొలగింపు ప్రహసనంగా మారుతుంది. ఏలూరు సీతంపేట కాలువల్లో తూడు, చెత్త పేరుకుపోయాయి. ప్రతి ఏటా నిధులు కేటాయిస్తున్నా అధికారులు తూతూమంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో కాలువలో నీటి ప్రవాహానికి తూడు అడ్డుపడుతుండడంతో నీరు ముందుకు సాగటం లేదు. గోదావరి, సీతంపేట కాలువల పరిధిలో పది వేల ఎకరాల ఆయకట్టు ఉంది. రబీలో నీరు అందక పంట పొలాలు ఎండిపోయి, భూమి నెర్రలిస్తుంది. ఈ ఏడాది మల్కాపురం, కొవ్వలి గ్రామాల ఆయకట్టు పరిధిలో వందలది ఎకరాలకు నీటి కొరత ఏర్పడింది.

పెదవేగి..సమస్యల జరి

దెందులూరు నియోజకవర్గంలో అధికంగా విస్తరించి ఉన్న ప్రాంతం పెదవేగి మండలం. నీటి కొరత తీవ్రంగానే ఉంది. ఎక్కువగా భూగర్భ నీటిపై ఆధారపడుతుంటారు. మండలం మధ్యలో నుంచి గోదావరి పట్టిసీమ కాలువ వెళ్తుంది. టిడిపి హయంలో రూ.వంద కోట్ల వ్యయంతో పోలవరం కాలువపై జగన్నాధపురం ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశారు. అయితే ప్రభుత్వం మారడంతో పథకం నిర్మాణం చేపట్టలేదు. ఎత్తిపోతల పథకం పూర్తయి ఉంటే, సమీప గ్రామాల్లోని పొలాలకు సాగునీరు అందేది. అప్పట్లో కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలను కలుపుతూ తమ్మిలేరుపై విజయరాయి వద్ద వంతెన నిర్మాణం చేపడతామని ప్రకటించారు. దీంతో నూజివీడును ఆనుకుని ఉన్న పెదవేగి మండలంలోని గ్రామాలకు వెళ్లేందుకు దగ్గర దారి ఏర్పడుతుంది. అయితే ఈ వంతెన నిర్మాణం ముందుకు వెళ్లడం లేదు. ప్రణాళిక దశలోనే ఉంది. మెట్ట ప్రాంతంలో పామాయిల్ భారీగా విస్తరించి ఉంది. అవసరాల దృష్ట్యా ఆయిల్‌పామ్‌కు మరో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనే డిమాండ్ రైతుల్లో ఉంది. ఇది ఇంకా కార్యరూపం దాల్చలేదు. మండలంలో రోడ్ల పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఐదేళ్లుగా నిర్మాణం చేపట్టలేదు. ఎన్నికల ముందే పలు రోడ్లను అభివృద్ధి చేశారు. అయితే నాగన్నగూడెం, దిబ్బగూడం, కూచిపూడి, రత్నాలకుంట వెళ్లే రహదారి, దుగ్గిరాల నుంచి నూజివీడు వెళ్లే రహదారులపై రాళ్లు పైకి లేచి ప్రమాదకరంగా మారాయి. కొన్ని రోడ్లను సగం మాత్రమే నిర్మించి వదిలేశారు. దీంతో రోడ్డు లేని చోట ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

టిడిపి చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి రోషన్‌కుమార్


మాట్లాడుతున్న రోషన్‌కుమార్

ప్రజాశక్తి - చింతలపూడి

టిడిపి కూటమి అధికారంలోకొచ్చాక సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని టిడిపి చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి సొంగ రోషన్‌కుమార్ ప్రజలకు హామీ ఇచ్చారు. మండలంలోని తిమ్మిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు వారి సమస్యలను రోషన్‌కుమార్‌కు వివరించారు. తమకు ప్రభుత్వ పథకాలు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని చెప్పారు. రోడ్లు, డ్రెయినేజీల సమస్యలకు పరిష్కారం చూపిస్తానన్నారు.

రోషన్ సతీమణి ప్రచారం

చింతలపూడి మండలంలోని జార్జిపేటలో రోషన్‌కుమార్ సతీమణి సొంగ విజయరోషన్ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయటానికి అమెరికా నుంచి వచ్చినట్లు తెలిపారు.


పలు గ్రామాల్లో రఘురామ సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - కాళ్ల

టిడిపి ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజును గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి రమాదేవి మండలంలోని ప్రాతళ్లమెరక, పల్లెపాలెం, కలవపూడి, మోడీ, ఎస్‌సి బోస్ కాలనీ గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరిని పలకరిస్తూ మహిళలకు కరపత్రాలు అందించారు. రానున్న ఎన్నికల్లో రఘురామకృష్ణంరాజును గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి హయాంలో నష్టపోయిన నిరుద్యోగులు

కాంగ్రెస్ నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి కానూరి బుజ్జి


ప్రచారంలో కానూరి బుజ్జి

ప్రజాశక్తి - నరసాపురం

బిజెపి హయాంలో నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని కాంగ్రెస్ నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి కానూరి ఉదయ భాస్కర్‌కృష్ణప్రసాద్ (బుజ్జి) అన్నారు. పట్టణంలోని పంజాసెంటర్, దర్గా సెంటర్‌లో సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ వశిష్ట వారధి నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేస్తామన్నారు. ఇండియా వేదికతోనే నిరుద్యోగుల సమస్యలు తీరతాయనన్నారు. డ్రెయినేజీ, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు, తెలగంశెట్టి సత్యనారాయణ, పొగాకు నారాయణరావు, సిపిఐ నాయకులు నెక్కంటి సుబ్బారావు, నాయకులు సోడదాసి శ్రీధర్, మల్లిపూడి శ్రీను, గుబ్బల కృష్ణారావు, పోలిశెట్టి బాబ్జీ, అమర్ పాల్గొన్నారు

ఇండియా వేదికతోనే ప్రత్యేక హోదా

సరిపల్లిలో కాంగ్రెస్ ఉంగుటూరు ఎంఎల్ఎ అభ్యర్థి హరికుమార్‌రాజు, సిపిఎం నేతల ప్రచారం


ప్రచారంలో హరికుమార్‌రాజు, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - గణపవరం


రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించేది ఇండియా వేదికేనని సిపిఎం నాయకులు, కాంగ్రెస్ ఉంగుటూరు ఎంఎల్ఎ అభ్యర్థి పాతపాటి హరికుమాం రాజు అన్నారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ ఉంగు టూరు ఎంఎల్ఎ అభ్యర్థి పాతపాటి హరికు మార్‌రాజు మండలంలోని సరిపల్లి గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు సిపిఎం నాయకులు ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ కరపత్రం అందిస్తూ మతత త్వాన్ని రెచ్చగొడుతున్న బిజెపి దాని పొతు, తొత్తు పార్టీలను ఓడించాలని, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.పెంటా రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు జె.చంద్రశేఖర్, ఇండియా వేదిక కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

నిడమర్రు : రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం నాయకులు కోరారు. కాంగ్రెస్ ఏలూరు ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య, ఉంగుటూరు ఎంఎల్ఎ అభ్యర్థి పాతపాటి హరికుమార్‌రాజులను గెలిపించాలని కోరుతూ మండలంలోని గుణపర్రు, ఒడ్డుగూడెం గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ శుక్రవారం వారు ప్రచారం చేశారు. సిపిఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు మాట్లాడుతూ బిజెపి ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చలేదన్నారు. బిజెపికి మద్దతు ఇస్తున్న వైసిపి, టిడిపి, జనసేనలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలగలేటి మోహన, రామవరపు శ్రీను, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బిసిలను నమ్మించి మోసగించిన జగన్

మాజీ మంత్రి పితాని సత్యనారాయణ


అభివాదం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

బిసిలను నమ్మించి మోసం చేసిన జగన్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి, టిడిపి ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి పితాని సత్యనారాయణ అన్నారు. ఏలూరులో గౌడ సమాఖ్య ఆధ్వర్యంలో గౌడ, శెట్టిబలిజ, శ్రీశయన, ఈడిగ ఆత్మీయ సదస్సును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పితాని సత్యనారాయణ హాజరయ్యారు. ఆయనకు టిడిపి ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బడేటి చంటి ఆయనకు ఘన స్వాగతం పలికారు. సదస్సు అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పితాని సత్యనారాయణ మాట్లాడారు. బిసిల కోసం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్ ఆ కార్పొరేషన్ల ఛైర్మన్లు కనీసం కూర్చొవడానికి కుర్చీలు కూడా వేయలేదన్నారు. వైసిపి అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ ఎన్నికల సమయంలో జగన్ ఎన్ని డ్రామాలాడిన నమ్మే పరిస్థితి లేదన్నారు. తొలుత నిర్వహించిన సదస్సులో బడేటి చంటి మాట్లాడుతూ వైసిపి పాలనలో దౌర్జన్యం, దోపిడీ, లూటీలు పెరిగిపోయాయని, ఈ తరుణంలో ధర్మం వైపు ఉండాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ అన్ని తరగతుల ప్రజలతో పాటు ప్రతిపక్షాల గొంతునొక్కే విధంగా వైసిపి రాక్షస పరిపాలన ఉందన్నారు. దీనిని అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంఆర్‌డి.బలరాం, పలువురు గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు.

పెనుగొండలో పితాని తనయుడి ప్రచారం

పెనుగొండ :టిడిపి ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి పితాని సత్యనారాయణను గెలిపించాలని ఆయన తనయుడు భానుచందర్ పెనుగొండలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమిని గెలిపించాలని కోరారు. బైపేవారిపేట, అంబేద్కర్ కాలనీ, గుబ్బలవారిగుడెం ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.

హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి - ఉండి

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి 85 ఏళ్ల పైబడినవారికి, 40 శాతం కన్నా ఎక్కువ అంగవైకల్యం ఉన్న వారికి ఎన్నికల సంఘం హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించిన నేపథ్యంలో శుక్రవారం ఉండి నియోజకవర్గం ఉండి, ఆకివీడు, కాళ్ల, పాలకోడేరు నాలుగు మండలాల పరిధిలో మొదటిరోజు ఆ ప్రక్రియను ప్రారంభించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్, ఉండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. ఉండి మండలం కలిగొట్ల గ్రామంలో ఉండి ఎంపిడిఒ శిస్టు రవీంద్ర ఆధ్వర్యంలో హోమ్ ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. మండల పరిధిలో మొత్తం తొమ్మిది మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. పాలకోడేరు మండల పరిధిలో ఎనిమిది మంది, ఆకివీడు మండల పరిధిలో ఎనిమిది మంది, ఆకివీడు మున్సిపాలిటీ పరిధిలో తొమ్మిది మంది ఓట్లు వేశారని తెలిపారు. ఉండి నియోజకవర్గ పరిధిలో మొత్తం 47 మంది ఓటింగ్ వినియోగించుకున్నారన్నారు.

ఉంగుటూరులో...

ఉంగుటూరు : దేశంలోనే తొలిసారిగా ఇంటి వద్దే ఓటింగ్ వేసే అవకాశాన్ని కల్పించిన క్రమంలో ఉంగుటూరు నియోజకవర్గంలో 223 మంది తమ ఓటు హక్కు వినియోగించేకునేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలో శుక్రవారం పోలింగ్ అధికారి, సహాయ పోలింగ్ అధికారి, సూక్ష్మ పరిశీలకుడు, వీడియోగ్రాఫర్, ఆర్మ్‌డ్ కానిస్టేబుల్ సమక్షంలో పగడ్బందీగా ఓటింగ్ పక్రియ నిర్వహించారు. అనారోగ్యంతో మంచంపై ఉన్నవారిని, 85 సంవత్సరాలు దాటిన వృద్ధులను ముందుగానే గుర్తించారు. ప్రత్యేక పోలింగ్ కంపార్ట్‌మెంట్‌లో ఓటును వేయించి సీల్డు కవర్‌లో అధికారుల సమక్షంలోనే సీల్డ్ డ్రమ్ముల్లో వేశారు. ఎక్కడా విమర్శలకు తావు లేకుండా వీడియో చిత్రీకరించామని రిటర్నింగ్ అధికారి, ఏలూరు ఆర్‌డిఒ ఖాజావలీ తెలిపారు.

కాళ్లకూరులో గోపాలకృష్ణంరాజు ప్రచారం

ప్రజాశక్తి - కాళ్ల

కాళ్లకూరు గ్రామ ప్రజలు చూపిస్తున్న ప్రేమ, అభిమానానికి ఎప్పటికీ మీకు సేవ చేయాలనిపిస్తుందని కాంగ్రెస్ ఉండి ఎంఎల్‌ఎ అభ్యర్థి వేగేశ్న వెంకట గోపాలకష్ణంరాజు అన్నారు. ఆయన స్వగ్రామం మండలంలోని కాళ్లకూరులో ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా, ఎంపిటిసిగా గెలిపించడంతో పాటు ఎంపిపిగా పనిచేసే అవకాశం వచ్చిందన్నారు. తనను ఎంఎల్‌ఎగా గెలిపించాలని కోరారు. తన తల్లిదండ్రులు స్వార్థం అనేది నేర్పలేదని, ప్రతిఒక్కరికీ చేతనైన సహాయం చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామ మహిళ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆర్యవైశ్యులకు అండగా టిడిపి కూటమి'

ప్రజాశక్తి - మొగల్తూరు

ఆర్యవైశ్యులకు అండగా టిడిపి కూటమి ఉంటుందని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎంఎల్‌ఎ బండారు మాధవనాయుడు అన్నారు. మొగల్తూరులోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆ సంఘ మండల శాఖ అధ్యక్షుడు అనంతపల్లి హరినాథ్‌బాబా అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ఆర్యవైశ్యుల సంఘ సభ్యుల సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమిని గెలిపించాలని కోరారు.

ఊరించి.. ఉసూరుమనిపించి..!

(మొదటి పేజీ నుంచి)

ఎంఎల్‌సి వంక రవీంద్ర, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బర్రె వెంకటరమణ పాల్గొన్నారు.

నరసాపురం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశా
ఎంఎల్‌ఎ ప్రసాద్‌రాజు

గత ఐదేళ్లలో నరసాపురం అభివద్ధికి అహర్నిశలు కృషి చేశానని నరసాపురం ఎంఎల్‌ఎ, వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సభా ప్రాంగణానికి ముఖ్యమంత్రి జగన్ రాకముందు ప్రసాదరాజు మాట్లాడారు. నర్సాపురం బస్టాండ్, ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేశానన్నారు. ఆక్వా యూనివర్సిటీ, మెడికల్ కళాశాల పనులు జరుగుతున్నాయన్నారు. తాగునీటిని పూర్తిస్థాయిలో అందిస్తున్నట్లు తెలిపారు.

రెండో సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్

ప్రజాశక్తి - భీమవరం

పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి అదనపు బియుల రెండో సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసి ఏడు నియోజకవర్గాలకు తరలించినట్లు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికకు అవసరమైన అదనపు బియుల రెండో సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు ఎం.దీప, ఎల్.నిర్మల్‌రాజ్ పరిశీలనలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశారు. ఈ సందర్భగా సుమిత్ కుమార్ మాట్లాడుతూ నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గానికి 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నరాని, రెండు బియులను ఏర్పాటు చేయల్సి వచ్చిందన్నారు. దీని నిమిత్తం అవసరమైన రెండు బియులను ఇతర జిల్లాల నుంచి తీసుకొచ్చినట్లు చెప్పారు. వీటిని నరసాపురం నియోజవర్గానికి సంబంధించిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు పంపించే క్రమంలో తొలుత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి చేశారన్నారు. దీనికి ముందే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఏడు నియోజకవర్గాలకు 1,463 బియులను తరలించామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, ఎలక్షన్ సెక్షన్ డిప్యూటీ తహశీల్దార్ ఎం.సన్యాసిరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను నిరోధించాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మానవ అక్రమ రవాణా నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యని, దీన్ని అధిగమించడానికి సంబంధిత అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బాధితుల పరిహారం అంశంపై మహిళలకు, పిల్లలకు న్యాయ సహాయము అంశంపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ కూనా కృష్ణారావు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ పీడీ పద్మావతి, డిసిపిఒ సూర్యచక్రవేణి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాలరావు, హ్యూమన్ ట్రాఫికింగ్ అధికారులు క్రాంతి ప్రియ పాల్గొన్నారు.

అక్రమ మద్యం నియంత్రణకు చర్యలు

కంట్రోల్ రూమ్ ఏర్పాటు
జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కుమరేశ్వరన్

ప్రజాశక్తి - ఏలూరు

అక్రమ మద్యం నియంత్రణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్‌ఎస్.కుమరేశ్వరన్, ఎక్సైజ్ డిపో మేనేజర్ దేవదత్తు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో జిల్లాలో అక్రమంగా మద్యం రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అక్రమ మద్యం రవాణాపై నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు క్రమంగా మద్యం తరలిస్తున్న తొమ్మిది మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసి, వారి నుంచి 207 మద్యం సీసాలను, ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, జిల్లాలో ఎక్కడైనా అక్రమ మద్యం, తదితరాలపై ఫిర్యాదులను 08812-355350 నెంబర్‌కు చేయవచ్చన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన నలుగురు ఉద్యోగులను తొలగించామని, ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా అధిక ధరలకు మద్యాన్ని విక్రయించే మద్యం దుకాణాల ఉద్యోగులపై కేసులు నమోదు చేశామని తెలిపారు. మద్యం డిపోలు, తయారీ డిస్టలరీలలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు.

6 నుంచి ఎస్ఆర్‌కెఆర్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల ఆరో తేదీ నుంచి పదో తేదీ వరకు ఫండమెంటల్స్ ఆఫ్ కంప్యూటర్స్, టూల్స్ అంశంపై వేసవి ఉచిత శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పదో తరగతి, ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో, ప్రయివేటుగా ఉద్యోగాలు చేస్తున్నవారికి కూడా ఎంఎస్ ఆఫీస్‌లో వర్డ్, ఎక్సెల్, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ తదితర సాఫ్ట్‌వేర్లు ఏ విధంగా ఉపయోగించాలో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుగా 9676355492 నెంబర్‌కు కాల్ చేసి తమ పేరును రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం తొమ్మిది నుంచి 11 గంటల వరకు రెండు గంటల పాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అన్ని రంగాల్లోనూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

టిడిపి ఉండి ఎంఎల్‌ఎ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు కుమార్తె ఇందిరా ప్రియదర్శిని

ప్రజాశక్తి - ఉండి

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తామని టిడిపి ఉండి ఎంఎల్‌ఎ అభ్యర్థి కనుమూరి రామకృష్ణంరాజు కుమార్తె కనుమూరి ఇందిరా ప్రియదర్శిని అన్నారు. మండలంలోని మహదేవపట్నం, చిలుకూరు, వెలివర్రు, పాములపర్రు గ్రామాల్లో టిడిపి మండలాధ్యక్షులు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రధాన సమస్యలైన తాగునీరు, డ్రెయినేజీలు, సీసీ రోడ్ల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ ప్రచారంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ శ్రీనివాస్, జనసేన మండలాధ్యక్షులు ఎడవెల్లి వెంకటేశ్వరరావు, బిజెపి మండలాధ్యక్షులు యర్రా విక్రమ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చెన్నంశెట్టి హరి నాయుడు, మహదేవపట్నం గ్రామ సర్పంచి వణిమా సుబ్బలక్ష్మి శ్రీనివాస్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంధి శ్రీనివాస్ కుటుంబసభ్యుల ప్రచారం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

వైసిపి భీమవరం ఎంఎల్‌ఎ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన కుటుంబ సభ్యులు పట్టణంలోని 25, 26 వార్డుల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమవరానికి జిల్లా కేంద్రాన్ని తెచ్చిన ఘనత గ్రంధి శ్రీనివాస్‌కే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ సతీమణి సత్యరాణి, కుటుంబ సభ్యులు భూవి శ్రీ, ప్రత్యూష, సుధ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులు ఏలూరులోని ఓటీపీ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్‌లో ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఓటీపీ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ సిఇఒ జి.హరిబాబు నియామక పత్రాలను కళాశాల ప్రిన్సిపల్ చేతులమీదుగా విద్యార్థులకు అందించారు.

ముగిసిన శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం డిఎన్ఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో భీమవరం బాలోత్సవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోకెన్ ఇంగ్లీష్, గ్రామర్ ఉచిత శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి డిఎన్ఆర్ కళాశాల సంయుక్త కార్యదర్శి కూనపురాజు రామకృష్ణంరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భీమవరం బాలోత్సవ కమిటీ అధ్యక్షులు ఇందుకూరి ప్రసాదరాజు, వసుధ ఫౌండేషన్ అందించిన ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలను, భీమవరం బాలోత్సవ సంఘం ప్రచురించిన వేమనశతక పద్యాల పుస్తకాలు విద్యార్థులకు అందించారు.

'టిడిపి కూటమితోనే రాష్ట్రాభివృద్ధి'

ప్రజాశక్తి - గణపవరం

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమిని గెలిపించాలని జనసేన ఉంగుటూరు ఎంఎల్‌ఎ అభ్యర్థి ధర్మరాజు అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి కూటమి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ప్రజాసేవే నా ధ్యేయం : బొలిశెట్టి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రజా సేవ చేయడానికి మాత్రమే తాను రాజకీయాల్లోకి వచ్చానని జనసేన తాడేపల్లిగూడెం ఎంఎల్‌ఎ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో నిరుల్లి కూరగాయల సంఘం పెద్దలు, జట్టు కార్మికులు, గుమస్తలతో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ పెద్దలు నంద్యాల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జనసేనలోకి తోలేరు ఉపసర్పంచి

ప్రజాశక్తి - వీరవాసరం

తోలేరు ఉపసర్పంచి భోగిరెడ్డి శ్రీనివాసరావు భీమవరం జనసేన ఎంఎల్‌ఎ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) సమక్షంలో శక్రవారం జనసేన పార్టీలో చేరారు. తోలేరులో అంజిబాబు ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా వైసిపిలో ఉన్న శ్రీనివాసరావు జనసేనలో చేరారు.

నరసాపురంలో 'మన కోసం మన నాయకర్'

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని లక్ష్మణేశ్వరం, కొప్పర్రు, పట్టణంలోని 19వ వార్డులో శుక్రవారం మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నరసాపురం ఎంఎల్‌ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్‌ను గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎంఎల్‌ఎ బండారు మాధవ నాయుడు, టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కొవ్వలి రామ్మోహన్‌నాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ ఎన్నికల ప్రచారం చేశారు.

ముఖ్య వార్తలు

శనివారం 4 మే 2024

5న ఇండియా వేదిక ఆధ్వర్యాన మోటార్ సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి - ఆచంట


ఈనెల 5వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు ఇండియా వేదిక ఆధ్వర్యాన మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ ఆచంట నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి నెక్కంటి వెంకట సత్యనారాయణ(సతీష్) అన్నారు. నర్సాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బిఆర్.నాయుడు, మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజులతో ఆచంట నియోజకవర్గ ఎన్నికల ప్రచార యాత్ర ఆచంట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఆచంట టౌన్, పెద్ద పేట చిన్న పేట పెనుమంచిలి, ఆచంట వేమవరం, కందరవల్లి, కరుగోరుమిల్లి, వల్లూరు, భీమలాపురం, కోడేరు, కొడమంచిలి, పెద్దమల్ల, చినమల్లం, నడిపూడి, సిద్ధాంతం, నడిపూడి వడలి, పెనుగొండ, మార్టేరు వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నెక్కంటి వెంకట సత్యనారాయణ శుక్రవారం విలేకరులకు తెలిపారు. మోటార్ సైకిల్ ర్యాలీకి సిపిఎం, సిపిఐ ఇండియా వేదిక కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు వందలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

టిడిపి మేనిఫెస్టోతో వైసిపికి షాక్

ఉండి అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజు

ప్రజాశక్తి - ఆకివీడు

చంద్రబాబు నాయుడు అమలు చేయబోయే కొత్త పథకాలను ప్రకటించిన వెంటనే వైసిపి గ్రాఫ్ పడిపోయిందని టిడిపి ఉండి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం మండలంలో పలువురు ప్రముఖులను కలిశారు. అందులో భాగంగా స్థానిక మసీదులకు వెళ్లి అక్కడ ప్రముఖులను కలిశారు. వారు చేపట్టబోయే కార్యక్రమాల గురించి ఆయన వారికి వివరించారు. తాను ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ మంతెన రామరాజు, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అజ్మల్, గోరేబాబు, షఫీ పాల్గొన్నారు.



వైసిపిలోకి చేరిన సుబ్బారావు

వైసిపిలోకి సుబ్బారావు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు మారిశెట్టి సుబ్బారావు, మాజీ ఎంఎల్ఎ ఈలి నాని ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎం, ఎంఎల్ఎ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ, అప్పడ వైస్ ఛైర్మన్ వడ్డి రఘురాం నాయుడుల సమక్షంలో వైసిపిలోకి చేరారు. టిడిపికి చెందిన ఈయన ఆ పార్టీని వీడి వైసిపిలో చేరారు. గత నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్న మారిశెట్టి సుబ్బారావు రెండుసార్లు మున్సిపల్ కౌన్సిలర్‌గా, ఒకసారి మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా పదవులు నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ ఈలి నానికి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొందారు. ఇటీవల సిఎం జగన్ సమక్షంలో ఈలి నాని వైసిపిలో చేరడంతో సుబ్బారావు కూడా అదే బాట పట్టారు. స్థానిక రామారావు పేటలో ఆయన నివాసం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు 200 మందితో మారిశెట్టి సుబ్బారావు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా మారిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ జగన్ ద్వారా భవిష్యత్తు తరాలకు, రాష్ట్రానికి మంచి జరుగుతుందనే ఆలోచనతో వైసిపిలో చేరుతున్నట్లు ప్రకటించారు.

తాడేపల్లిగూడెం మున్సిపల్ అదనపు కమిషనర్‌గా మురళీకృష్ణ


తాడేపల్లిగూడెం:తాడేపల్లిగూడెం మున్సిపల్ అదనపు కమిషనర్‌గా డి.మురళీకృష్ణను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన డాక్టర్ అనపర్తి శామ్యూల్ బదిలీ అయ్యారు. ఈయనను జిల్లా కలెక్టరేట్ బదిలీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు కలెక్టరేట్‌లో పనిచేస్తారు. మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలను మున్సిపల్ ఇంజనీర్ డి.మురళీకృష్ణకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

విశ్వసనీయతకు చిరునామా నాగరాజు

టిడిపి ఉండి అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజు

ప్రజాశక్తి - ఉండి

విశ్వసనీయతకు చిరునామా జుత్తిగ నాగరాజు అని టిడిపి ఉండి నియోజకవర్గ అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. శుక్రవారం ఉండి జనసేన పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు యడవల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కనుమూరి రఘురామకృష్ణంరాజు, ఉండి ఎంఎల్ఎ, టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, జనసేన పిఎసి సభ్యులు వేగేశ్న కనకరాజు సూరి పాల్గొని నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విశ్వసనీయతకు చిరునామాగా నాగరాజు నిలిచాడని, ఉండి ఎంఎల్ఎగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నప్పటికీ పొత్తులో భాగంగా ఉండి నియోజకవర్గాన్ని టిడిపికి కేటాయించడంతో పవన్ కళ్యాణ్ సూచనల మేరకు టిడిపి అభ్యర్థి విజయమే లక్ష్యంగా నియోజకవర్గంలో పర్యటనలు చేస్తూ జనసైనికులను ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. చాలా నియోజకవర్గాల్లో జనసేన ఇన్‌ఛార్జిల నుంచి టిడిపి అభ్యర్థులకు ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఉండిలో నాగరాజు క్రమశిక్షణతో వైసిపి వ్యతిరేక ఓటు చీలకూడదనే ఉద్దేశంతో టిడిపికి మద్దతు తెలిపారని అన్నారు. టిడిపి కూటమి అధికారం చేపట్టిన తర్వాత నాగరాజు ఉన్నత స్థానానికి చేరుకుంటారని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు హరినాయుడు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నెగంటి రూత్ కళ నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.



నాగరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్ఆర్ఆర్

లెనిన్ సేవలు మరువలేనివి

సిపిఎం, డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - ఆకివీడు

సిపిఎం, డివైఎఫ్ఐకు లెనిన్ చేసిన సేవలు మరువలేనివని పలువురు సిపిఎం నాయకులు కొనియాడారు. మా రుబోయిన లెనిన్ మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన నివాసం వద్ద గురువారం రాత్రి పలువురు సిపిఎం, డివైఎఫ్ఐ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కేతవీటి నాయుడు మాట్లాడుతూ డివైఎఫ్ఐ ప్రతిష్టాత్మకంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సంక్రాంతి యోజనాలు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కన్వీనర్‌గా లెనిన్ అపూర్వ పాత్ర పోషించారని కొనియాడారు. గాదిరాజు విశ్వనాథరాజు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్‌గా, సిపిఎం నాయకునిగా, పలు సంఘాల సలహాదారులుగా లెనిన్ సేవలు ఎవరూ అందించలేరని తెలిపారు. లెనిన్ బాబు మృతి ఆకివీడు డివైఎఫ్ఐ పట్టణ కమిటీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు డోకల సత్యనారాయణ, గేదెల రాము, ప్రజానాట్యమండలి నాయకులు ఎస్‌కె.వల్లి, డివైఎఫ్ఐ నాయకులు గేదెల ధనుష్, బొక్క వర్మ, బొడ్డుపల్లి రాంబాబు, గోపిశెట్టి రాంబాబు, ఐద్వా నాయకురాలు బి.కళ్యాణి పాల్గొన్నారు.



లెనిన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అధికారం లేకపోయినా సేవ చేయడమే లక్ష్యం

జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్



సవిత్యపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బొలిశెట్టి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రజా సంక్షేమ అభివృద్ధి అంటే పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజలకు సేవ చేయడమేనని, సిఎం జగన్‌పై, ఇక్కడ కొట్టు సత్యనారాయణపై జనంతో పాటు సొంత పార్టీలోనూ తిరుగుబాటు మొదలైందని, వైసిపి నుంచి నాయకులందరూ టిడిపి, జనసేన కూటమిలోకి లైన్ కడుతున్నారని జనసేన నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శుక్రవారం స్థానిక 15వ వార్డు సవిత్యపేటలో ఉమ్మడి కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ఉన్న కొట్టు సత్యనారాయణ ఈ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, నియోజకవర్గంలో డ్రెయినేజీ, రోడ్ల వ్యవస్థపై అధ్వానంగా ఉందని, పురపాలక సంఘం నిధులకు గండ్లు కొట్టిన నేత ఎవరైనా ఉన్నారంటే అది మన కొట్టు సత్యనారాయణ అన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి ఈ దొాష్టిక పాలనకు స్వస్తి చెప్పి, కూటమి అభ్యర్థి అయిన తనని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బ్యాలెట్లో ఐదో నెంబర్ గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సవిత్యపేటలోని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వలవల బాబ్జి, ఈతకోట తాతాజీ, అడబాల రామారావు, కన్న లక్ష్మీనాయుడు, దూద్ భాష పాల్గొన్నారు.

మార్టేరులో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలోని మార్టేరు గ్రామంలో బూత్‌ల వారీగా వైసిపి పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థుల గెలుపు కోరుకుంటూ శుక్రవారం డోర్ టూ డోర్ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌ఛార్జి కొవ్వూరి బ్రహ్మేశ్వరరెడ్డి నాయకత్వంలో వెలగల నారాయణ రెడ్డి, పాలసత్తి సోమిరెడ్డి, మండ విశ్వనాథ్ నారాయణ రెడ్డి, మేడపాటి చిన్నా రెడ్డి, గుడిమెట్ల వెంకట గౌతమ్ రెడ్డి, తమనంపూడి భవానీ ప్రసాద్ పాల్గొన్నారు.

మొగల్తూరులో 'మన కోసం మన నాయకర్'

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని వార్ల గ్రామంలో మన కోసం మన నాయకర్ కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. జనసేన నరసాపురం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి జనసేన ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. తొందర్లో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీని ఆదరించాలని కోరారు.



ప్రచారంలో నాయకర్


చెమ్మచెరువులో ఆకట్టుకుంటున్న లక్ష్మణ ఫలాలు

ప్రజాశక్తి - ఆచంట

సీతాఫలం తెలుసు.. రామాఫలం గురించి విన్నాం.. లక్ష్మణ ఫలం ఏమిటి? అంటూ ఆశ్చర్యపోతున్నారా? అయితే రండి ఆచంట మండలం ఆచంట పంచాయతీ పరిధి చెమ్మచెరువు గ్రామంలో కౌలు రైతు బొక్క సత్యనారాయణ ఇంటి ఆవరణలో ఉన్న లక్ష్మణ చెట్టుకు లక్ష్మణ ఫలాలు కాయడంతో చూపరులను ఆకట్టుకుంటుంది. సీత, రామ, హనుమాన్ ఫలాలతో పాటు లక్ష్మణ ఫలం కూడా ఉండటం విశేషం.. అయితే సీతా, రామ, హనుమాన్ ఫలాలు ఒకే విధంగా ఉంటే లక్ష్మణ ఫలం మాత్రం అందుకు భిన్నంగా ఉంటుంది. అత్యంత అరుదైన లక్ష్మణ ఫలం క్యాన్సర్‌లోని పలు వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఫలం తొక్కతో సహ గింజల గుజ్జు, ఆకులు, ఔషధ గుణాలు కలిగి ఉండడం విశేషం. ఈ సంవత్సరం తమ ఇంటి వద్ద రెండు చెట్లు ఉన్నాయని, ఈ చెట్టుకు 5 లక్ష్మణ ఫలాలు కాశాయని, క్యాన్సర్ రోగులకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని చెమ్మచెరువు గ్రామానికి చెందిన కౌలు రైతు బొక్కా సత్యనారాయణ తెలిపారు. ఇది చూడటానికి ఉమ్మెత్త కాయ మాదిరిగా ముళ్లతో నిండి ఉండటం ఈ ఫలం యొక్క ప్రత్యేకత.



చెట్టుకు కాసిన లక్ష్మణ ఫలాలు



ప్రచారం నిర్వహిస్తున్న సీతారామ్

సీతారామ్ ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం చినపేట, 23, 25 వార్డుల్లో కాంగ్రెస్ భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థి అంకెం సీతారామ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారామ్ మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం చేపట్టబోయేది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో ఇండియా వేదిక విజయం సాధిస్తుందని తెలిపారు. ప్రత్యేక హోదా అనేది కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు. దేశంలో బిజెపి అరాచక పాలనకు స్వస్తి పలకాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 9 గ్యారెంటీలతో ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి పేద కుటుంబంలో మహాలక్ష్మి పథకం కింద మహిళకు నెలకి రూ.8,333 ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమనాగ కేశవ్ బాబు, జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్, రాష్ట్ర కార్యదర్శి దుండి రవివర్మ పాల్గొన్నారు.

టిడిపికి కిల్లాడి రాజీనామా

తాడేపల్లిగూడెం: టిడిపికి, ప్రాథమిక సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్లు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కిల్లాడి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక హంగ్రిబర్డ్ ఫంక్షన్ హాల్లో తన అనుచరులతో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాలుగా టిడిపికి సేవలందించామని తెలిపారు. అయినా తనకు సముచిత స్థానం కల్పించలేదని, దీంతో మనస్తాపానికి గురై పార్టీకి రాజీనామా చేసినట్టు తెలిపారు. గతంలో బిసిలకు ప్రత్యేక స్థానం కల్పిస్తామని, ఎంఎల్ఎగా బిసిలకు అవకాశం ఇస్తామని పలుమార్లు టిడిపి రాష్ట్ర అదినాయకత్వం చెప్పిందన్నారు. దీంతో టిడిపికి వెన్నుదన్నుగా ఉంటూ అభివృద్ధికి కృషి చేశామన్నారు. తమ నాయకుడు ఈలి నాని వైసిపిలో చేరడంతో తాము కూడా ఆయన వెంట వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వార్డు నాయకులు, కార్యకర్తలతో చర్చించి వైసిపిలో చేరేందుకు త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.


హోమ్ ఓటింగ్ వేసిన వృద్ధురాలు

హోమ్ ఓటింగ్ తొలిరోజు విజయవంతం

పశ్చిమ కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే కార్యక్రమం తొలి రోజు విజయవంతమైనట్లు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్‌కుమార్ తెలిపారు. హోమ్ ఓటింగు ప్రక్రియ ఇంకా కొనసాగుతుందని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి 85 ఏళ్ల పైబడిన వారు, 40 శాతం కన్నా ఎక్కువ వికలాంగత్వం ఉన్న వారికి ఎన్నికల సంఘం హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. పోలింగు అధికారి, సహాయ పోలింగు అధికారి, సూక్ష్మ పరిశీలకుడు సమక్షంలో ఈ ఓటింగు జరుగుతుందన్నారు. ప్రత్యేక పోలింగు కంపార్టుమెంట్లో ఓటు వేయించి సీల్డు కవర్లో అధికారుల సమక్షంలోనే సీల్డ్ డ్రమ్ములో భద్రపరుస్తారన్నారు. అర్హులంతా తమ ఓటు హక్కును తమ ఇంటి వద్దే వినియోగించుకోవాలని కోరారు.

ఏలూరు: ఇంటి వద్దే ఓటింగు అవకాశాన్ని కల్పించిన క్రమంలో ఏలూరు జిల్లాలో తొలి రోజు హోమ్ ఓటింగ్ విజయవంతంగా ప్రారంభమైందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి 85 సంవత్సరాలుపైబడిన వారు, 40 శాతం కన్నా ఎక్కువ వికలాంగత్వం ఉన్న వారికి ఎన్నికల సంఘం హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ఈ విధంగా జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో తొలి రోజు శుక్రవారం జిల్లా మొత్తం 579 మంది హోమ్ ఓటింగ్ వినియోగించుకున్నారని తెలిపారు. పోలవరం నియోజకవర్గంలో 90 మంది, ఉంగుటూరులో 113 మంది, ఏలూరులో 54 మంది, చింతలపూడిలో 63 మంది, దెందులూరులో 87 మంది, కైకలూరులో 113 మంది, నూజివీడులో 59 మంది హోమ్ ఓటింగ్ వినియోగించుకున్నారని చెప్పారు. ఈ ప్రక్రియ వీడియోగ్రాఫర్, ఆర్మ్డ్ కానిస్టేబుల్ సమక్షంలో పకడ్బందీగా సాగుతుందని తెలిపారు. హోమ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారంతా తమ ఓటు హక్కు తమ ఇంటి వద్దే వినియోగించుకోవాలన్నారు.

200 రోజులు ఉపాధి పనులు చూపాలి: వ్యకాస

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం రూరల్

ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు డిమాండ్ చేశారు. ఉపాధి పర్యటనలో భాగంగా మండలంలోని మెట్టఉప్పరగూడెం, ఇటుకులగుంట గ్రామాల్లో నేతలు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో రూ.రెండు లక్షల కోట్లు కేటాయించాలని, కూలీలకు 200 రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో కూలీలకు పని సమయంలో తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలువురి శారద, ఉక్కుసురి రామలక్ష్మి, గుండుమోగుల బుల్లి, లక్ష్మి, దేవి, కుమారి, మరియమ్మ, మంగ, పెద్దిరాజు పాల్గొన్నారు.

18 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి మండలం రాఘవాపురంలో 18 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ చిన్న రాట్నాలు తెలిపారు. వారు శుక్రవారం రాజీనామా పత్రాలు అందజేశారని చెప్పారు.

ఇండియా వేదికతోనే సమస్యల పరిష్కారం

సిపిఐ ఎంఎల్ఎ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఏలూరుఅర్బన్

ప్రజల సమస్యల పరిష్కారం ఇండియా వేదిక గెలుపుతోనే సాధ్యమవుతుందని సిపిఐ ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం స్థానిక కొమడవోలు, బావిశెట్టివారిపేటతోపాటు పలు ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వాసితులకు నష్టపరిహారం, మెరుగైన మౌలిక వసతులతో పునరావాస కాలనీల ఏర్పాటుతోపాటు ప్రజా సమస్యలను ఇండియా వేదిక అధికారంలోకి రాగానే పరిష్కరిస్తుందని తెలిపారు.


మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి కిషోర్

నగరంలో తాగునీరు సమస్య పరిష్కారం. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు. సిపిఎం అభ్యర్థి నగర కార్యదర్శి పళ్లెం కిషోర్ మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు హరించుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో ప్రజావాణిని వినిపించే వారిని మాత్రమే గెలిపించి చట్టసభలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ నేతలు పుప్పాల కన్నబాబు, ఉప్పులూరి హేమశంకర్, కురెళ్ల వరప్రసాద్, కడుపు కన్నయ్య, పొటేలు పెంటయ్య, ఎ.అప్పలరాజు, గేదెల నాగేశ్వరరావు, మావూరి విజయ, ఎస్.బాలు, సిపిఎం నాయకులు ఎం.ఇస్సాక్, కాంగ్రెస్ నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

బిజెపి పొత్తు, తొత్తు పార్టీలను ఓడించాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం


మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి - భీమవరం

ప్రస్తుత ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం కోరారు. ప్రజాస్వామ్య ప్రమాదంలో పడిందని, రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి బిజెపి కంకణం కట్టుకుందని, వీటిని కాపాడుకోవాలంటే ఇండియా వేదిక గెలుపు ద్వారానే సాధ్యమని అన్నారు. స్థానిక మెంటేవారితోట సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా జిల్లాలో ఎన్నికల ప్రచారం, కర్తవ్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ జిల్లాలో నర్సాపురం ఎంపి స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా కెబిఆర్.నాయుడు, భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థిగా అంకెం సీతారాం, ఉండిలో వేగేశ్న గోపాలకృష్ణంరాజు, పాలకొల్లులో కొలుకులూరి అర్జునరావు, ఆచంటలో నెక్కంటి సత్యనారాయణ (సతీష్), తణుకులో కడలి రామారావు, తాడేపల్లిగూడెంలో మార్నీడి శేఖర్ (బాబ్జి), నర్సాపురంలో కానూరి బుజ్జి బరిలో ఉన్నారని, వీరందరినీ గెలిపించాలని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇండియా వేదిక అభ్యర్థుల విజయానికి విస్తృతంగా ప్రచారం, సభలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రజల సమస్యలను పరిష్కరించలేదని, పైగా నియంతృత్వ పరిపాలన సాగిస్తోందన్నారు. ధరలు తగ్గిస్తానని చెప్పి అరికట్ట లేదన్నారు. విదేశాల్లో మూలుగుతున్న నల్లధనాన్ని వెలికి తెస్తానన్నది తేకపోగా ఎన్నికల బాండ్ల పేరుతో వేల కోట్లు లూటీ చేసిందన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలు పట్టించుకోలేదని మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసిందని, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వేజోన్, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, కడపలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణం గాలికొదిలేసిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టిన బిజెపిని ఓడించాలని విజ్ఞప్తి చేశారు. నర్సాపురం బిజెపి ఎంపీ అభ్యర్థిని ఓడించాలని, బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన అభ్యర్థులను, బిజెపికి లొంగిపోయి తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపి అభ్యర్థులను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ నెల 7న విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి, 19న ఆదర్శ ప్రజా నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలు జరపాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో జిల్లా నాయకులు చింతకాయల బాబూరావు, బి.వాసుదేవరావు, కర్రి నాగేశ్వరరావు, పి.వి.ప్రతాప్, కె.రాజారామ్మోహన్‌రాయ్, జుత్తిగ నర్సింహమూర్తి పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ సంబరాలను విజయవంతం చేయాలి

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు



విద్యార్థులను సత్కరిస్తున్న వక్తలు

ప్రజాశక్తి - ఏలూరు

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు షేక్ ముస్తాఫాఅలీ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో ప్రతిఒక్క కార్యకర్త స్వర్ణోత్సవ సంబరాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లాలో పదో తరగతి పరీక్షల్లో ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు. ముందుగా జిల్లాస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన ఏలూరు మండలం శనివారపుపేట జెడ్‌పి హైస్కూల్‌కు చెందిన మురాల మహేష్‌బాబు (588), ఉంగుటూరు మండలం కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శానం నందిని ప్రియ (587), చాట్రాయి మండలం చిన్నంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జబ్బురీరి యశ్వంత్ (586)లను సత్కరించారు. అనంతరం జిల్లాస్థాయిలో మెరుగైన మార్కులు సాధించిన పోలిరెడ్డి జ్యోష్ణిక ప్రియ (595), లుక్కా ధనుష (592), జొన్నకూటి శ్రీరామ్ (591)లను సత్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రాక్షి రవికుమార్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన పిల్లలందరినీ అభినందించారు. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బి.సుభాషిణి, ఎస్.కిషోర్‌కుమార్, జిల్లా కార్యదర్శులు పి.వి.సాగర్‌బాబు, ఎస్.సుధారాణి, నంబూరు రాంబాబు, బి.అనురాధ, జి.దేవానందరావు, ఇ.శివశంకర్, కె.కమల్‌కుమార్, ఎవి.బేతాళరావు, రాష్ట్ర కౌన్సిలర్లు సిహెచ్.స్వర్ణరేఖ, ఎవి.అప్పారావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.మోహనరావు, ఆడిట్ కమిటీ సభ్యులు తేరా ప్రసాద్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

13న పోలింగ్‌కు విస్తృత ఏర్పాట్లు: కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్

జిల్లాలో ఈ నెల 13న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో పారద ర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్ తెలిపారు. శుక్రవారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలవారీగా జిల్లా ఎన్నికల అధికారులు చేస్తున్న ఏర్పాట్లను న్యూఢిల్లీ నిర్వచన్ సదన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్‌వ్యాస్ సమీక్షించారు. ముఖ్యంగా ఎన్నికలను పటిష్టంగా నిర్వహించేందుకు, శాంతి భద్రతల పరిరక్షణకు, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని నియంత్రించేందుకు, ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలను ఆయన సమీక్షించారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ.రామన్, జిల్లా పోలీసు పరిశీలకులు టి.శ్రీధర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు టి.జోర్డాన్ బూటియా, పి.కీర్తినారాయణ్, మేఘశ్యామ్ గౌరవ్ మధుకర్, డిఆర్ఒ డి.పుష్పమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా జిల్లాలో ఏర్పాటు చేసిన 1,744 పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం, ప్రథమ చికిత్సా కేంద్రంతోపాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. జిల్లాలో అర్హులైన ప్రతిఓటరూ ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా తమ ఓటుహక్కు వినియోగించుకునే దిశగా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

నేడు, రేపు పిఒ, ఎపిఒలకు శిక్షణ

దెందులూరు ఆర్ఒ బి.లావణ్యవేణి

ప్రజాశక్తి - దెందులూరు

దెందులూరు నియోజకవర్గానికి నియమితులైన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఈ నెల 4, 5 తేదీల్లో వట్లూరు మహిళా కళాశాలలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు దెందులూరు రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి వట్లూరు సిఆర్‌ఆర్ మహిళా కళాశాల పీజీ బ్లాక్‌లో ఈ నెల 4,5 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, అధికారులు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలన్నారు.

వట్లూరు సిఆర్‌ఆర్ మహిళా కళాశాలలో భద్రపరిచిన వివిప్యాట్లలో బెల్ కంపెనీ ఇంజినీర్ల సహాయంతో దెందులూరు నియోజకవర్గం, ఏలూరు పార్లమెంటు నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల లోడింగ్ కార్యక్రమం ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో నిర్వహించామనిలావణ్యవేణి తెలిపారు.